V3 NEWS విశ్వంభర
30-10-2024 బుధవారం
www.vishvambhara.com
జనరల్ న్యూస్


అక్షరదీక్ష

## ఫార్మా కాలుష్యంపై ఎన్హెచ్ఆర్సి కి ఫిర్యాదు.. ఆరు నెలల్లో 5 రియాక్టర్ పేలుళ్లు!

విశ్వంభర, చౌటుప్పల్



చౌటుప్పల్,పోచంపల్లి ఫార్మా పరిశ్రమల కాలుష్యం, వరుస రియాక్టర్ పేలుళ్లపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కు తెలంగాణ హోమియోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డా. చినుకని శివ ప్రసాద్ ఫిర్యాదు చేశారు. గత ఆరు నెలల్లో సుమారు ఐదు రియాక్టర్ పేలుళ్లు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.పరిశ్రమల కాలుష్యంతో గాలి, నీరు, భూమి కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ప్రజారోగ్యంతో పాటు పశువులు, పంటలు, రైతుల జీవనోపాధిపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వరుస ప్రమాదాలపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టి, గాలి, నీరు, భూమిపై శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాలని ను ఎన్హెచ్ఆర్సీనీ కోరినట్లు తెలిపారు.ఫార్మా కాలుష్యం కేవలం పర్యావరణ సమస్య కాదని, ప్రజల జీవించే హక్కు, ఆరోగ్య హక్కు, సురక్షితమైన పర్యావరణంలో జీవించే హక్కుతో ముడిపడిన మానవ హక్కుల సమస్య అని డా. శివ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు, రైతులపై కాలుష్య ప్రభావాన్ని అంచనా వేయాలని కోరారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం కంటే పారిశ్రామిక అభివృద్ధి ముఖ్యమైనది కాదని స్పష్టం చేశారు.

అక్షరదీక్ష

## సాయి నగర్ కాలనీ కమిటీ నియామకం

ఎల్బీనగర్ ఆగష్టు 23 అక్షరదీక్ష



ఉమ్మడి హయత్ నగర్ డివిజన్లోని సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులు రామచంద్ర ప్యానెల్ గెలుపొందింది. ఉపాధ్యక్షులుగా వి రాంరెడ్డి, కార్యదర్శిగా యానాల కృష్ణారెడ్డి,సహాయ కార్యదర్శిగా ప్రసాద్, కోశాధికారిగా భూపాల్ రెడ్డిలు విజయం సాధించారు.ఈ సందర్భంగా యానాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గెలుపొందిన పానెల్ సభ్యుల సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తావని, కాలనీ అభివృద్ధి కోసం కాలనీ ప్రజలతో కలుపుకొని వెళ్తామని అన్నారు. తమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

అక్షరదీక్ష

అక్షరదీక్ష

## ఫార్మా కాలుష్యంపై ఎన్హెచ్ఆర్సి కి ఫిర్యాదు.. ఆరు నెలల్లో 5 రియాక్టర్ పేలుళ్లు!

చౌటుప్పల్, ఆగష్టు 23 అక్షరదీక్ష



చౌటుప్పల్,పోచంపల్లి ఫార్మా పరిశ్రమల కాలుష్యం, వరుస రియాక్టర్ పేలుళ్లపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కు తెలంగాణ హోమియోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డా. చినుకని శివ ప్రసాద్ ఫిర్యాదు చేశారు. గత ఆరు నెలల్లో సుమారు ఐదు రియాక్టర్ పేలుళ్లు చోటుచేసుకున్నాయని పేర్కొన్నా రు.పరిశ్రమల కాలుష్యంతో గాలి, నీరు, భూమి కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ప్రజారోగ్యంతో పాటు పశువులు, పంటలు, రైతుల జీవనోపాధిపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వరుస ప్రమాదాలపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టి, గాలి, నీరు, భూమిపై శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాలని ను ఎన్హెచ్ఆర్సీనీ కోరినట్లు తెలిపారు.ఫార్మా కాలుష్యం కేవలం పర్యావరణ సమస్య కాదని, ప్రజల జీవించే హక్కు, ఆరోగ్య హక్కు, సురక్షితమైన పర్యావరణంలో జీవించే హక్కుతో ముడిపడిన మానవ హక్కుల సమస్య అని డా. శివ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు, రైతులపై కాలుష్య ప్రభావాన్ని అంచనా వేయాలని కోరారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం కంటే పారిశ్రామిక అభివృద్ధి ముఖ్యమైనది కాదని స్పష్టం చేశారు.

అక్షరదీక్ష

అక్షరదీక్ష